మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

శనివారం SATURDAY
13.4.2024

NAMASTE TELANGANA

కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14
సంపుటి (Volume): 13 || సంచిక (Issue): 289 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


శనివారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-32. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: పంచమి పగలు 12-05 వరకు. నక్షత్రం: మృగశిర రాత్రి 12-50 వరకు. వర్జ్యం: ఉదయం 6-26 నుంచి ఉదయం 8-02 వరకు. రాహుకాలం: ఉదయం 6-26 నుంచి ఉదయం 8-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-43 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-01 నుంచి సాయంత్రం 5-37 వరకు. అశ్విని కార్తె, మేష సంక్రమణం రాత్రి 9-04 గంటలకు.



## పదిరోజుల్లో 10 వేలు

- 73,350కి చేరిన బంగారం ధర
- ఒక్కరోజే రూ.1,050 పైకి
- కిలో వెండి రూ.86,300

› 12



## చేవెళ్ల నుంచే శంఖారావం

**నేడు బీఆర్‌ఎస్ బహిరంగ సభ**

- రంగారెడ్డి జిల్లా నుంచే లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభం
- సాయంత్రం 5 గంటలకు కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ
- కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ప్రజలకు వివరించనున్న బీఆర్‌ఎస్ అధినేత

› 3

## సుధీర్ మాదిగకే టికెట్



- వరంగల్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఉద్యమ నేత
- ప్రస్తుతం జడ్పీచైర్మన్‌గా ఉన్న సుధీర్‌కుమార్
- కేసీఆర్ నిర్ణయంపై ఉద్యమకారుల హర్షం
- 2001 నుంచి కేసీఆర్ వెంటే మారేపల్లి

హైదరాబాద్, ఏప్రిల్ 12 (నమస్తే తెలంగాణ): వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హనుమకొండ జిల్లా వాసి, మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధీర్‌కుమార్ ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరిషత్తు చైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడిగా, అధినేతతో కలిసి పనిచేస్తున్న సుధీర్‌కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహాలు, సూచనల › 2వ పేజీలో



› 2

## ధర తగ్గిస్తే ఊరుకోం

**వ్యాపారులు కుమ్మక్కైతే కఠిన చర్యలు**

- మిల్లర్లు, ట్రేడర్ల లైసెన్స్ రద్దుతోపాటు బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి
- రైతులు ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతే మార్కెట్‌కు తేవాలి
- ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

## కేసుల సంగతి తేలేదాకా వడ్లు కొనం

› 2

- జనగామ మార్కెట్ కార్యదర్శికి ధాన్యం వ్యాపారుల లేఖ
- పచ్చి ధాన్యం తెస్తుండటం వల్లే ధర తగ్గిస్తున్నామని స్పష్టీకరణ
- సర్కారు, ట్రేడర్ల మధ్య నలుగుతున్న రైతులు.. ధరలేక విలవిల

## బీసీలకు దమ్ముంటే..

**చేవెళ్ల కాంగ్రెస్ నేత అభ్యంతరకర వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియో వైరల్**

- చేతనైతే ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించుకోండి
- ఓట్లకు, బూట్లకు ఆశపడకపోతే చేసి చూపించండి
- బీసీ ఓటర్లకు కాంగ్రెస్ నేత మోహన్‌రెడ్డి సవాల్
- సెల్ఫీ వీడియోపై రగులుతున్న బీసీ సంఘాలు
- దురహంకార వ్యాఖ్యలపై బీసీ నేతల ఆగ్రహం
- పార్లమెంట్ ఎన్నికల్లో తేల్చుకుందామని హెచ్చరిక



సెల్ఫీ వీడియోలో చేవెళ్ల కాంగ్రెస్ నాయకుడు మోహన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్12 (నమస్తే తెలంగాణ):

'మహేశ్వరం నియోజకవర్గం నేత మోహన్‌రెడ్డిని మాట్లాడుతున్న. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రెడ్డిల గురించి మాట్లాడుతున్నడని కొంతమంది బీసీ లీడర్లు అంటున్నరు. నేను ఒక్కటే సవాల్ విసురుతున్న. బీసీలకు దమ్ము, ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే.. ఓట్లకు, బూట్లకు ఆశపడకపోతే.. నిజాయితీగా బీసీల మీద అభిమానం ఉంటే.. చేవెళ్ల ఎంపీగా బీసీ అభ్యర్థిని గెలిపించి చూపెట్టుండ్రి. మీకు దమ్ము, ధైర్యం, నిజం, నిజాయితీ ఉంటే బీసీని గెలిపించుకోండి'

.... ఇవీ చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు. బీసీలను కించపర్చేలా, బీసీల సత్తాను సవాల్ చేసిన ఈ వ్యాఖ్యలు శుక్రవారం సోషల్ మీడియాలో పెనుదుమారం రేపాయి. కాంగ్రెస్ నాయకుడి వ్యాఖ్యలు తమను అవమానపర్చేలా ఉన్నాయని వెనుకబడిన తరగతుల నేతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బీసీల ఉన్నతిని అవమానించేలా, శక్తిని చులకన చేసేలా కాంగ్రెస్ నేత మాట్లాడారని వారు మండిపడుతున్నారు. బీసీలు తమ › 3వ పేజీలో

## వంద రోజుల్లోనే రుణ మాఫీ చేస్తామన్లేదు

› 2



- డిసెంబర్ 9 నాడే అని కూడా చెప్పలె
- ఏడాది సమయం పడుతుందన్నం
- మేం అదే చెప్పినం.. చూసుకోండి
- కడియం కావ్యపై వ్యతిరేకత నిజమే
- కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



## నార్కో టెస్ట్‌కు సిద్ధం

- ఫోన్ ట్యాపింగ్‌పై లై డిటెక్టర్ పరీక్షలకు సైతం నేను రెడీ
- రేవంత్, కిషన్‌రెడ్డీ రావాలి
- భట్టి, పొంగులేటి, ఉత్తమ్ ఫోన్లను ట్యాపింగ్ చేయలేదని ముఖ్యమంత్రి ఒప్పుకోవాలి
- దేశంలోని ప్రతి ప్రతిపక్ష నేత ఫోన్ ట్యాపింగ్ అవుతున్నది
- కావట్లేదని కిషన్‌రెడ్డి చెప్తరా?
- ట్యాపింగ్‌పై దుర్వినియోగానికి పాల్పడితే శిక్షించాల్సిందే › 3
- నాపై ట్యాపింగ్ ఆధారాలుంటే కోర్టులో నిరూపించాలి: కేటీఆర్

*రేవంత్‌రెడ్డీ.. ఫోన్ ట్యాపింగ్‌పై సత్తా ఉంటే, ప్రభుత్వానికి దమ్ముంటే ఆధారాలతో సహా కోర్టు ముందు నిలబెట్టు. తప్పు చేసినవాడిని శిక్షించు. ప్రభుత్వం నీది కదా? నిన్నెవడు ఆపుతున్నడు?*

-కేటీఆర్

## సీబీఐ కోరుకున్న జవాబే చెప్పాల్నా?

- మౌనంగా ఉండే హక్కు రాజ్యాంగం కల్పించింది
- తెలియనప్పుడు మౌనంగా ఉండొచ్చునని సుప్రీం చెప్పింది
- మద్యం కేసులో సీబీఐ తీరును ఎండగట్టిన కవిత లాయర్లు
- 3 రోజుల సీబీఐ కస్టడీకి ప్రత్యేక కోర్టు అనుమతి

› 10



## ఇరాన్ వార్ సైరన్

- ఇజ్రాయెల్‌పై 48 గంటల్లో దాడులు చేయొచ్చని వార్తలు
- ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్న ఇజ్రాయెల్
- సంయమనం పాటించాలని ప్రపంచ దేశాల హితవు
- ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలకు వెళ్లొద్దంటూ కేంద్రం సలహా

› 11



సిద్దిపేటలో నిర్వహించిన బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## ప్రశ్నించే గొంతుక బీఆర్‌ఎస్సే

**పార్లమెంట్‌లో తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది గులాబీ పార్టీయే**

- రేవంత్ ప్రభుత్వానివి లీకులు, ఫేక్ వార్తలే
- తెలంగాణకు బద్ధ వ్యతిరేకి కమలం పార్టీ
- బీఆర్‌ఎస్‌ను లేకుండా చేయాలని కుట్రలు
- డమ్మీలతో బీజేపీకి కాంగ్రెస్ మద్దతు
- బడేభాయ్-చోటేభాయ్‌ది బలమైన బంధం
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్సే
- సిద్దిపేట, కరీంనగర్ సమావేశాల్లో హరీశ్

› 10

*మొన్నటిదాకా బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి. బడే భాయ్, చోటే భాయ్ బంధం బలపడుతున్నది. చీకటి ఒప్పందంలో భాగంగా కరీంనగర్‌లో వినోద్‌కుమార్ గెలవకుండా కాంగ్రెస్ బలహీనమైన అభ్యర్థిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నది. అందుకే ఇప్పటి వరకు ఈ సీటుకు అభ్యర్థిని ప్రకటించలేదు.*

-హరీశ్‌రావు

## కేసీఆర్ మాటే నిజమైంది!

- సాగర్‌లో అందుబాటులో 14 టీఎంసీలు
- నిర్ధారించిన కేఆర్‌ఎంబీ త్రిసభ్య కమిటీ
- ఏపీకి 5.5, తెలంగాణకు 8.5 టీఎంసీలు
- అవసరమైతే మేలో మళ్లీ సమావేశం

› 10



## నల్లగొండ, పాలమూరులో అకాల వర్షాలు

- పలుచోట్ల తడిసిన ధాన్యం.. దెబ్బతిన్న పంటలు › 2
- పిడుగుపడి మహిళ.. కరెంట్‌షాక్‌తో తోడికోడళ్లు మృతి








